క్లుప్తంగా

నిరుపేదకు ఆర్థిక సాయం



సాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

టెక్కలి రూరల్: మండలంలోని చిన్నకేదరి గిరిజన గ్రామానికి చెందిన నిరుపేద ధర్మారావు ఇంటి నిర్మాణానికి నర్సింగపల్లి గ్రామానికి చెందిన నర్సింగపల్లి సేవాసంఘం సభ్యులు గురువారం రూ.15800 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఎన్ని షణ్ముఖరావు, సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న జెమ్స్ వైద్యులు

మందస: మండలంలోని బిన్నళమదనాపురం పంచాయతీ వెంకటవరదరాజపురంలో గురువారం గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొర్ల కన్నారావు ఆధ్వర్యంలో జెమ్స్ ఆసుపత్రి వైద్య నిపుణులు 208 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెమ్స్ డాక్టర్లు దయాకర్, మనీషా, అరుణ్, అమర్, ట్రస్ట్ ప్రతినిధులు మార్పు వెంకటేశం, కొంచాడ సురేష్‌కుమార్, ఉగ్గిపల్లి మోహనరావు, మధుబాబు, జెమ్స్ మేనేజర్ బి.చిన్నారావు, ఏరియా మేనేజర్ రాపాక తిరుపతిరావు, పీఆర్ఓ జె.మధు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఔదార్యం



యువతకు పుస్తకాలు అందజేస్తున్న సీఐ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిని శ్రీరామకృష్ణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ కోనేరు వద్ద నిర్వహిస్తున్న గ్రంథాలయానికి వాటర్ ప్యూరిఫైర్, పోటీ పరీక్షల పుస్తకాలను ఎస్పీ జి.ఆర్.రాధిక నేతృత్వంలో సీఐ విజయానంద గురువారం అందజేశారు. కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవసంఘ అధ్యక్ష కార్యదర్శులు వాసు, శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2.40 కోట్లతో తరగతి గదులు ప్రారంభం



అదనపు భవనాలు ప్రారంభిస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: కాశీబుగ్గ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం ప్రారంభించారు. నాడు–నేడు ఫేజ్–02లో భాగంగా సుమారు రూ.2.40 కోట్లతో మూడు అంతస్తుల మేర ఈ అదనపు తరగతి గదులను నిర్మించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, స్థానిక కౌన్సలర్, జిల్లా వాణిజ్యవిభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, జిల్లా షీప్ అండ్ గోట్ సంఘ చైర్మన్ రాపాక చిన్నారావుయాదవ్, బల్ల శ్రీను, హెచ్‌ఎం చిన్నంనాయుడు పాల్గొన్నారు.

శ్రీకాకుళ విప్లవోద్యమ నేత అప్పలసూరి



మామిడిపల్లిలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు

పలాస: శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాట విప్లవ నేత అమర వీరుడు మామిడి అప్పలసూరి అని సి.పి.ఐ.ఎం.ఎల్.న్యూడెమొక్రసీ జిల్లా నాయకుడు గొరకల బాలకృష్ణ అన్నారు. ఈ నెల 21న కోమర్తిలోని అప్పలసూరి స్మారక స్తూపం వద్ద జరుగనున్న వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరుతూ ఉద్దానం ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. మామిడిపల్లిలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద కరపత్రాలు విష్కరించారు. కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పి.కుసుమ, పి.వై.ఎల్ జిల్లా కన్వీనర్ సార జగన్, కుత్తుం హేమక్క, రాపాక మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు

కవిటి: ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. బల్లిపుట్టుగ పంచాయతీ బల్లిపుట్టుగ గ్రామంలో రూ.49 లక్షలు జలజీవన్ మిషన్ నిధులు, రూ.5 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో ఇంటింటికి మంచినీటి కుళాయి పనులను గురువారం ఆమె ప్రారంభించారు. ఉపసర్పంచ్ తలగాన భూసయ్య, జన్ని కమల, పుచ్చ దుర్యోధన, వజ్జ ప్రసాద్, మార్పువెంకటేష్ పాల్గొన్నారు.

లక్షాధికారులుగా మహిళలు



కవిటి: లబ్ధిదారులకు చేయూత చెక్కును అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

- సంక్షేమ పథకాలలో సింహభాగం స్త్రీలకే
- వైఎస్సార్ చేయూత సంబరాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కవిటి/ఇచ్ఛాపురం: రాష్ట్రచరిత్రలో స్వయం సహాయక సంఘాల్లోని అన్ని వర్గాల మహిళల్ని లక్షాధికారుల్ని చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. కవిటిలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నాలుగో విడత చేయూత సంబరాల్లో ఆమె పాల్గొని సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాలుగో విడతగా 6836 మంది లబ్ధిదారులకు రూ.12,81,94,000 చెక్కును మహిళా సమాఖ్య సభ్యులకు అందించారు. కవిటి మండలంలో నాలుగు విడతల్లో ఒక్కో మహిళకు రూ.18750 వంతున రూ.75000 అందుకున్నట్లు వివరించారు.ఈ లెక్కన కవిటి మండలంలో నాలుగు విడతలుగా 27344మందికి రూ.51,27,00,000 నిధులు అందించడం చరిత్రాత్మకమన్నారు. ఇదేకాకుండా ఆసరా జగనన్న తోడు తదితర పథకాల్ని కూడా భారీమొత్తంలో మహిళలకు ప్రయోజనం కల్పించడం అభినందనీయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ, కె.ప్రకాష్, పి.నేతాజీ, వై.నీలయ్య, దేవరాజ్ సాహు, జె.యుగంధర్, పి.లక్ష్మణరావు, పి.నీలాచలం, పి.శేఖర్, పీఎం తిలక్, నర్తు శివాజీ, ధర్మారావు, శంకర్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

చేయూతతో మహిళాభ్యున్నతి..

రాష్ట్రం ప్రభుత్వం అందజేస్తున్న వైఎస్సార్ చేయూత పథకంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఇచ్ఛాపురం పురపాలక సంఘం పురుషోత్తపురంలో వైఎస్సార్ చేయూత 4వ విడత సంబరాలను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సీఎం జగన్ కులం, మతం, ప్రాంతం, పార్టీలను చూడకుండా అన్ని వర్గాలకు సమన్యాయం చేశారని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి తేడాను మీరే గుర్తించాలన్నారు. 2329 మంది లబ్ధిదారులకు నాలుగు విడతలుగా రూ.14,71,50,000 అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లీ, కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, చాట్ల పుష్ప, బచ్చు జగన్నాథం, వార్డు పెద్దలు, పార్టీ నాయకులు కాళ్ల మదన్, దేవ, కె.రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



కవిటి: చేయూత సంబరాల్లో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు



ఇచ్ఛాపురం: లబ్ధిదారులకు చెక్ అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే ప్రగతి



పితాతొళిలో సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, నాయకులు

- భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి సీదిరి అప్పలరాజు

మందస: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస మండలం పిడిమందస, కుంటికోట, వీరగున్నమ్మపురం, పితాతొళి, భైరిసారంగపురం గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, సామాజిక భవనాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో పల్లెటూర్లుగా ఉన్న ప్రాంతాలు నేడు ప్రభుత్వ భవనాలతో కళకళలాడుతున్నాయన్నారు. మండల కేంద్రానికి వెళ్లాల్సిన భారం ప్రజలకు తగ్గిందన్నారు. సంక్షేమ పథకాలను గ్రామ వలంటీర్లు ఇంటికే తీసుకువచ్చి ఇస్తున్నారని, దరఖాస్తు చేసి, ఆయా పథకాలను మంజూరు చేయిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్నే ఆశీర్వదించాలని కోరారు. మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. భైరిసారంగపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హరిపురంలో డిగ్రీ విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొని ప్రభుత్వ పథకాలు, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, ఎంపీడీఓ అరసాడ రఘుపతిరావు, వ్యవసాయాధికారి జి.నాగరాజు, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సాత్ర డిల్లేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ చింతాడ గణపతి, పితాతొళి, కుంటికోట, వీరగున్నమ్మపురం, బీఎస్‌పురం సర్పంచ్‌లు చింతాడ సుధా, దుంపల వైకుంఠరావు, కర్రి గోపాలకృష్ణ, రట్టి సరస్వతి, ఎంపీటీసీ మట్ట లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీలు దుంపల లింగరాజు, మురపాల నారాయణ, బాడ జగన్నాయకులు, నాయకులు బేపల తిరుపతి(చిన్న), గుంపు జగదీష్, బాలక విజయశ్రీ, మట్ట షణ్ముఖరావు, గజ్జి దేశాయి, సాప రామారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు జీరు పాపారావు, చింతాడ చలపతిరావు పాల్గొన్నారు.

మేలు చేసిన వారికి మద్దతుగా నిలవండి



దేవుపురంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న పేరాడ తిలక్ తదితరులు

నందిగాం: ప్రతి కుటుంబానికి మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిఒక్కరూ మద్దతుగా నిలవాలని వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. గురువారం నందిగాంలో సచివాలయం –1, దేవుపురంలో రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్‌క్లినిక్‌లను ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి ప్రారంభించారు. దేవుపురంలో మాజీ ఎంపీపీ యర్ర చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తిలక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా మేలు చేకూర్చారని గుర్తు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి అధికశాతం నిధులు కేటాయిస్తూ అభివృద్ధిని చేసి చూపించారని తెలిపారు. నియోజకవర్గంలో ఆఫ్‌షోర్, మూలపేటపోర్టు, విత్తనోత్పత్తి కేంద్రం వంటి శాశ్వతమైన పనులు చేశారని వివరించారు. గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉన్న అచ్చెన్నాయుడు, రామ్మోహననాయుడు ఒక్క శాశ్వతమైన అభివృద్ధి పని చేశారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సువ్వారి వసంత్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, కురమాన బాలకృష్ణారావు, అట్టాడ శ్రీనివాసారవు, మదిన గోపాలకృష్ణ, బాలక మధుసూదనరావు, చిన్ని జోగారావు, అంబోడి విష్ణు, పోలాకి మోహనరావు, కింతలి శేషగిరి, సేలాడ లావన్న, కవిటి ఎర్రన్న, టొంప రామారావు, కంచరాన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక



వైఎస్సార్‌సీపీలోకి చేరిన టీడీపీ కార్యకర్తలకు కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ

టెక్కలి: టెక్కలి మండలం గూడేం పంచాయతీకి చెందిన టీడీపీ కార్యకర్తలు గురువారం ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్ట సుధాకర్, తిప్పాన ఆదినారాయణరెడ్డి, బుసకల శ్రీనివాస్, గండేటి కూర్మారావు ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు గండేటి చిన్నారావు, తలగాన చిన్నారావు, గండేటి బాలగోవింద్, గండేటి రాఘవయ్య, గండేటి సాయి, మన్నేల రాముతో పాటు సుమారు 50 కుటుంబాలు మూకుమ్మడిగా వైఎస్సార్‌సీపీ లోకి చేరాయి. ఇందులో గండేటి చిన్నారావు భార్య గడచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ తరఫున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేశారు. గూడేం పంచాయతీలో టీడీపీలో ఎన్నో ఏళ్లుగా కార్యకర్తలుగా కొనసాగుతున్న వీరంతా వైఎస్సార్‌సీపీ లోకి చేరడంతో ఆ పంచాయతీలో టీడీపీకి గట్టి షాక్ తగిలింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు టి.ప్రసాద్, పి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పార్కు ప్రారంభం



మఠం సరియాపల్లిలో వైఎస్సార్ పార్కును ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: వైఎస్సార్ సీపీ పాలనలో రాష్ట్రం అన్నింటా అభివృద్ధి చెందుతోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పేర్కొన్నారు. మఠం సరియాపల్లి పంచాయతీ పరిధిలో గురువారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.40లక్షలు ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, జగనన్న పాలకేంద్రం భవనం, రూ.5లక్షలు నాడు–నేడు పథకం నిధులతో ఎ.పి.మోడల్ స్కూల్ అభివృద్ధి పనులు, రూ.15లక్షలు గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ పార్క్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన అభివృద్ధిని వివరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీకే మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో, సర్పంచ్, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



హరిశ్చంద్రపురంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కోటబొమ్మాళి: మంచి చేసిన ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మరోసారి మద్దతు పలికి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు, నాయకులు కోరారు. గురువారం హరిశ్చంద్రపురం పంచాయతీలో మేము సిద్ధం–మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు, సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీలు బగాది దివాకర్, పూజారి సత్యం, వాన అసిరినాయుడు, బొడ్డు చెంచులు, జేసీఎస్ ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, ఏఎంసీ డైరెక్టర్ మెట్ట శాంతారావు, వైఎస్సార్ సీపీ నాయకులు తర్ర కామినాయుడు, కాల్ల గణపతి, బల్లి కామరాజు, రాంపాత్ని శివారెడ్డి, మెట్ట సింహాచలం, గూట్ల లక్ష్మణరావు, మెట్ట మోహన పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం



తాగునీటి పథకం పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ డాక్టర్ పైలదేవదాస్ రెడ్డి

కంచిలి: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పైలదేవదాస్ రెడ్డి అన్నారు. కొల్లూరు సచివాలయం పరిధిలోని సిర్తలి గ్రామంలో 15వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామీణ మినీ తాగునీటి పథకం, పురుషోత్తపురం సచివాలయం పరిధిలో 15వ ఆర్థిక సంఘం ఎంపీపీ నిధులతో బోరు, మినీ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు ఎంపీపీ గురువారం భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రేఖా లక్ష్మీనారాయణ, తులసిమోహన్ రెడ్డి, పైల రాజయ్య, మద్ది ఢిల్లీరావు, పైల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బూరగాం సచివాలయం పరిధిలో రైతులకు జగనన్న భూరక్ష–శాశ్వత భూహక్కు పుస్తకాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతలు మద్దు వెంకటరావు, మద్దిల భీమారావు, మద్దు అభియాదవ్, బొట్టా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

100 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ



ఇళ్ల పట్టాలు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీలో జగనన్న కాలనీ లబ్ధిదారుల్లో ప్రభుత్వం ఇటీవల రిజిస్ట్రేషన్ చేసిన 100 మందికి ఇళ్ల పట్టాలను చైర్‌పర్సన్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాస్, పైలదేవదాస్ రెడ్డి, సర్పంచ్ నగిరి ప్రభావతి, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, ఎంపీటీసీ పొడుగు కామేష్, శరత్, జక్కం ఉదయ్ కుమార్, కొంచాడ నెహ్రూ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: గరుడబద్రలో గురువారం జగనన్న కాలనీ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇంటి పట్టాలను మంత్రి సీదిరి అప్పలరాజు గురువారం పంపిణీ చేశారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

టెక్కలి: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా పాటించేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్ స్పష్టం చేశారు. ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎస్ఎస్‌టీ తదితర ఎన్నికల సిబ్బందితో గురువారం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా అంకితభావంతో పనిచేయాలన్నారు.

టీడీపీ, జనసేనలది కండువాల రాజకీయం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పదో వార్డులో జనసేన, టీడీపీ నాయకులు వారి కుటుంబాలకే కండువాలు వేసి వైఎస్సార్ సీపీ నాయకులు చేరారని చెప్పడం సిగ్గుచేటు అని 10వ వార్డు కౌన్సిలర్ శర్వాణి గీత అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, పేదలకు అందించిన సంక్షేమ పథకాలపై శివాలయం వద్ద చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

శాంతియుతంగా సామూహిక వివాహాలు

వజ్రపుకొత్తూరు రూరల్: బాల్యవివాహాలకు తావులేకుండా శాంతియుతంగా సామూహిక వివాహాలు జరుపుకోవాలని కాశీబుగ్గ రూరల్ సీఐ పి.ఈశ్వరరావు, తహశీల్దార్ సురేష్ అన్నారు. నువ్వలరేవులో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న సామూహిక వివాహ వేడుకల నేపథ్యంలో గురువారం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఐకమత్యంగా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఐ సీహెచ్ రామారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ, సర్పంచ్ ముర్వల యజ్ఞా, ఉప సర్పంచ్ ముర్వల దేవా, ఎంపీటీసీ సభ్యులు త్రినాథ్, రామకృష్ణ, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు నీలాంబర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

కాశీబుగ్గ: అప్రమత్తత, అవగాహనతో సైబర్ నేరాలు అరికట్టవచ్చునని కాశీబుగ్గ డీఎస్పీ జి.నాగేశ్వరరెడ్డి అన్నారు. ఆశ్రా(అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్) ఆధ్వర్యంలో ఈ నెల 15న ఎచ్చెర్లలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న సైబర్ నేరాలు అవగాహన సదస్సు పత్రికను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆశ్రా జాయింట్ సెక్రటరీ జి.ఎం.ఎస్.అనిల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కంచిలి: విద్యార్థులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ బమ్మిడి అప్పారావు అన్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన 11వ ఆల్‌ఇండియా చిల్డ్రన్స్, యూత్ ఆర్ట్ కాంపిటీషన్ పెయింటింగ్ ఎగ్జిబిషన్‌లో పాఠశాలకు చెందిన 15 మంది గోల్డ్ మెడల్స్, 15 మంది సిల్వర్ మెడల్స్, ఒక విద్యార్థికి చిత్రకళ రత్న గోల్డ్ మెడల్ వచ్చింది. వీరిని గురువారం అభినందించారు. వైస్‌ప్రిన్సిపల్ డి.మల్లికార్జునరావు, ఆర్ట్ ఉపాధ్యాయుడు డి.మన్మధరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

టెక్కలి రూరల్: చల్లపేట గ్రామ సమీప జాతీయరహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... చాకిపల్లి గ్రామానికి చెందిన పి.లావణ్య, సీహెచ్ రామకృష్ణ టెక్కలి నుంచి కోటబొమ్మాళి వైపు ఆటోలో వెళ్తుండగా తన ముందు వెళ్తున్న లారీని దాటే ప్రయత్నంలో లారీ ఆటోను ఢీకొట్టింది. ప్రమాదంలో ఆటో బోల్తాపడి అవతలి రోడ్డుకు వెళ్లిపోయింది. ఆటోలో ఉన్న రామకృష్ణ, లావణ్య ఇద్దరికీ గాయాలయ్యాయి. వీరిని స్థానికులు టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై టెక్కలి పోలీసులకు సమాచారం అందించారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాలు


టెక్కలి: సంతబొమ్మాళి మండలం నర్సాపురం గ్రామానికి చెందిన బొల్ల మోహన్, గోవిందపురం గ్రామానికి చెందిన నీలాపు సంతోషికుమారిలకు ఫీల్డ్ అసిస్టెంట్ నియామక పత్రాలను ఎమ్మెల్సీ, దువ్వాడ శ్రీనివాస్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దుక్క భూషణ్‌రెడ్డి, రెయ్యి రామిరెడ్డి, నాయకులు తంబాల ఈశ్వర్‌రెడ్డి, యర్ర చక్రవర్తి, పోలాకి మోహన్, అట్టాడ శ్రీనివాస్, పూడి తిరుపతిరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాల ప్రారంభం



వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని గరుడబద్ర, చీపురపల్లి పంచాయతీలలో సుమారు రూ.2 కోట్లు వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను గురువారం మంత్రి సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. మెట్టూరు పంచాయతీ పరిధిలోని వంకులూరు రాకాసి గెడ్డపై రూ.5.65 కోట్లు వ్యయంతో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, సర్పంచ్‌లు పిట్ట గీతారాణి, గూడ గిరిజ, దాసరి కుసుమ, లింగాల సంధ్యా, తిర్రి కామేశ్వరి, విప్ తిర్రి గుణ, ఎంపీటీసీ కొండప్ప సురేఖ, పార్టీ నాయకులు పిట్ట జోగారావు, గూడ ఈశ్వరరావు, దాసరి పాపారావు, జోగి అప్పారావు, వడ్డి కరుణకర్, తిర్రి రాజారావు, తిర్రి లక్ష్మీనారాయణ, కర్రి తిరుపతి, లండ రామలింగం, ఇరోతు హేమంత్‌పాల్గొన్నారు.

బూత్ కమిటీలదే కీలకపాత్ర



ఇచ్ఛాపురం రూరల్: పార్టీ బలోపేతంలో, ఎన్నికల నిర్వహణలో బూత్ కమిటీల పాత్ర కీలకమైనదని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. గురువారం ఎంపీపీ కార్యాలయంలో మండలం, మున్సిపాలిటీ స్థాయిలోని బూత్ కమిటీల కన్వీనర్లతో సమావేశమై దిశా నిర్దేశం చేశారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప, నియోజకవర్గ బూత్ కన్వీనర్ రాంపత్ని చిట్టిబాబు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, నీలాపు సారధిరెడ్డి, సాడి గురుమూర్తి, నీలాపు డిల్లీ, రంగాల జానీ, ఆశి కృష్ణారెడ్డి, లోపింటి దీనబంధురెడ్డి, బాకి లక్ష్మీనారాయణ, దక్కత శ్రీరాములు పాల్గొన్నారు.

కిడ్నీలపై శ్రద్ధ అవసరం

కవిటి: ప్రపంచ కిడ్నీదినోత్సవాన్ని పురస్కరించుకుని శిలగాం జెడ్పీ ఉన్నత పాఠశాల చిన్నారులు కిడ్నీల ఆరోగ్యంపై చైతన్యకార్యక్రమాలు నిర్వహించారు. వ్యక్తిగత శ్రద్ధతోనే సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని నినదించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మందస: మూత్ర పిండాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని అపోలో డయాలసిస్ క్లినిక్ డాక్టర్ బ్రహ్మర్షి, మేనేజర్ అనిల్‌స్వరూప్ అన్నారు. మందసలో గురువారం కిడ్నీవ్యాధుల అవగాహనా సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో సీనియర్ టెక్నీషియన్ కె.లక్ష్మణ్, స్టాఫ్ నర్స్ హిమకల్యాణి, ఎస్.దివ్య, సంధ్య, ప్రియ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి

వజ్రపుకొత్తూరు రూరల్: డీఎస్సీ– 1998, 2008 ద్వారా మినిమమ్ టైం స్కేల్ (ఎంటీఎస్) పద్ధతిలో నియమితులైన ఉపాధ్యాయుల సర్వీసులను క్రమబద్ధీకరించి వారి సర్వీస్‌లకు వయోపరిమితి పెంచాలని ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర సభ్యులు, జిల్లా కన్వీనర్ జి.మధుసూధన్‌రావు కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

బెంతొరియా నేత వినూత్న నిరసన

కంచిలి: మండలంలోని ఆముదాలపుట్టుగలో గురువారం జరిగిన జామి ఎల్లమ్మ జాతర మహోత్సవంలో బెంతొరియా నేత, స్టీల్ ప్లాంట్ ఉద్యోగి పరమానంద బిసాయి వినూత్న వేషధారణ ధరించి నిరసన తెలియజేశారు. గత 30 ఏళ్లుగా ఏ కులం లేకుండా జీవిస్తున్న బెంతొరియా ప్రజల బాధను వ్యక్తపరుస్తూ ఉరిపోసుకొనే వేషాన్ని ధరించారు.

విదేశాల్లో విద్యకు విస్తృత మార్గాలు

టెక్కలి: విదేశాల్లో విద్యనభ్యసించడానికి విస్తృత మార్గాలు ఉన్నాయని విశాఖపట్నానికి చెందిన యునిఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బ్రాంచ్ మేనేజర్ అనిత కొమ్మరాజు అన్నారు. విదేశాల్లో విద్యావకాశాలపై గురువారం టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అధ్యాపకులు డి.యుగంధర్, కె.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి వితరణ

కంచిలి: మకరాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు వైఎస్సార్ సీపీ నేత వజ్జ మృత్యుంజయరావు కుమారుడు ప్రవీణ్ సాగర్ పరీక్ష సామగ్రిని ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వట్టి బాబూరావు, ఉపాధ్యాయులు రమణ, సోమేశ్వరరావు, సూర్యనారాయణ, పీడీ ఎల్‌కె పండా, మీనాక్షి , మంజు, గ్రామయువత ఎలుసూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం

టెక్కలి: స్థానిక శంభానవీధిలోని షిర్డీసాయి ఆలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో వార్షికోత్సవ పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు, బాబాకు కాగడ హారతులు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు.